# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 437 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.13.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## తెలంగాణ బీజేపీ చీఫ్ హౌస్ అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద కూల్చివేతలపై హిందూ సంఘాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో పెద్దమ్మ గుడి దగ్గర కుంకుమార్చనకు హిందూసంఘాల పిలుపు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కాగా రాంచందర్ రావును గృహ నిర్బంధం చేయడాన్ని బీజేపీ నేతలు ఖండించారు.

## ఎమ్ ఎల్ సి బలరాం వెంకట్ ని తన నివాసంలో కలిసి పరామర్శించిన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

అనారోగ్యం నుంచి కోలుకున్న ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ ని ఆయన నివాసంలో పరామర్శించిన మంత్రి సీతక్క రాఖీ కట్టి, పూర్తిస్థాయిలో కోలుకొని ప్రజా సేవలో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించిన మంత్రి సీతక్క

## స్థానిక ఎన్నికలుత్వరలో కీలక నిర్ణయం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

బి.సి లకు పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని సీఎం రేవంత్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై టి పి సి సి.చీఫ్ మహేష్ కుమార్ గౌడ్తో నిన్న చర్చించారు. ఈనెల 16/17న పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ మీటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీపరంగా రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నేతలతో చర్చించనున్నారు. మరో నాలుగైదు రోజుల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడే అవకాశముంది.

## అమరావతిరాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

హాజరైన పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, సీఆర్డీఏ నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు రాజధాని నిర్మాణం కోసం మొత్తం రూ. 81,317 కోట్ల మేర పనుల్ని ప్రతిపాదించిన సీఆర్డీఏ ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచిన సీఆర్డీఏ. రాజధానిలో 74 ప్రాజెక్టుల పనులు ప్రారంభమైనట్టు సీఎంకు వివరించిన అధికారులు హౌసింగ్, ఇతర భవనాల నిర్మాణాలు, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలు, రోడ్లు,డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా పనులు, వరద నియంత్రణ పనులు కూడా చేపట్టినట్టు వెల్లడి రికార్డు టైమ్ లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## పులివెందులలోని ఎం పి అవినాష్ ఇంటి దగ్గర ఉద్రిక్తత



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

అవినాష్‌రెడ్డి ఇంటి దగ్గర భారీగా పోలీసుల మోహరింపు పులివెందుల జడ్పీటీసి ఉపఎన్నిక నేపథ్యంలో ముందస్తు చర్యలు ఇంటి ముందు బైఠాయించి అవినాష్‌రెడ్డి నిరసన అవినాష్‌రెడ్డిని కడపకు తరలించిన పోలీసులు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి హౌస్ అరెస్ట్ వేంపల్లిలో వైసీపీ నేత సతీష్‌రెడ్డి హౌస్ అరెస్ట్

## బీసీ రిజర్వేషన్లపై పీఏసీ మీటింగ్ ఈ నెల 16 లేదా 17న నిర్వహించే చాన్స్

**సీనియర్ల అభిప్రాయాలు తీసుకొని ముందుకెళ్లాలని సీఎం రేవంత్ నిర్ణయం**
**పీసీసీ చీఫ్ మహేశ్‌తో గంటన్నరపాటు భేటీ**
**బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై సమాలోచనలు**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, నామినేటెడ్ పోస్టులపైనా చర్చ**
**పీసీసీ చీఫ్ రెండో విడత పాదయాత్రపైనా డిస్కషన్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

హైదరాబాద్, బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించకపోవడంతో 42 % బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ల అభిప్రాయం తీసుకొని ముందుకువెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 16 లేదా17న పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో పీసీసీ చీఫ్ మహేశ్ సమావేశమయ్యారు. గంటన్నరపాటు ఇద్దరూ భేటీ అయి.. పలు అంశాలపై సమాలోచనలు చేశారు. బీసీ రిజర్వేషన్లు, లోకల్బాడీ ఎలక్షన్స్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక, నామినేటెడ్పోస్టులు, పీసీసీ చీఫ్ రెండో విడత పాదయాత్ర సహా పలు కీలక అంశాలపై చర్చ సాగింది.




బీసీ బిల్లులు, పంచాయతీ రాజ్చట్టసవరణ ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి ఆమోదించకపోవడంతో స్థానిక ఎన్నికలకు ఎలా ముందుకెళ్లాలనేదానిపై సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ చీఫ్మహేశ్‌గౌడ్ చర్చించారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర సర్కారు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాని విషయం ప్రస్తావనకు వచ్చింది. బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించకుంటే కనీసం ఆర్డినెన్స్ద్వారా పంచాయతీరాజ్చట్టంలో రిజర్వేషన్లపై ఉన్న 50శాతం సీలింగ్ఎత్తివేసి.. జీవో ద్వారా ఎన్నికలకు వెళ్లాలని భావించామని, కానీ ఆర్డినెన్స్‌ను కూడా పెండింగ్ పెట్టడంతో ఇప్పుడు పార్టీపరంగా 42 రిజర్వేషన్లు ఇవ్వడమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని సీఎం పేర్కొన్నట్లు తెలిసింది.

దీనికి పార్టీపరంగా తమకేమీ ఇబ్బంది లేదని మహేశ్గౌడ్ అన్నట్లు సమాచారం. కీలకమైన నిర్ణయం కావడంతో పీఏసీ సమావేశంలో సీనియర్లతో చర్చించి, వారి సలహాతో ముందుకు వెళ్లాలని ఇద్దరూ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. హైకోర్టు ఇచ్చిన గడువులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, తాము పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తే మిగిలిన పార్టీలు కూడా ఇవ్వక తప్పదని ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

**సర్వే రిపోర్ట్ ఆధారంగానే అభ్యర్థి ఎంపిక**

త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల అంశంపై సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ చర్చించినట్టు తెలిసింది. ప్రస్తుతం సర్వే కొనసాగుతున్నందున.. ఆ రిపోర్టు వచ్చిన తర్వాతే అభ్యర్థిని ఎంపిక చేయాలని, ఆలోగా కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను జనంలోకి తీసుకెళ్లే కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించామని, వారు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తున్నారని, పార్టీ పరంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని పీసీసీ చీఫ్ గుర్తుచేసినట్లు తెలిసింది. జూబ్లీహిల్స్‌లోనూ కంటోన్మెంట్ తరహా ఫలితాలు రిపీట్ చేసేందుకు అనుసరించాల్సిన ఇతరత్రా వ్యూహాలపై సీఎం, పీసీసీ చీఫ్ చర్చించినట్లు పార్టీవర్గాలు చెప్తున్నాయి.

**రెండో విడత పాదయాత్రపై..**

రెండో విడత పాదయాత్రను ఈ నెల 23 నుంచి నిర్వహించబోతున్నామని, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు, ఎన్ని రోజులు కొనసాగించాలనే దానిపై త్వరలో పార్టీ నేతలతో నిర్వహించే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని రేవంత్‌రెడ్డికి మహేశ్గౌడ్ తెలిపారు. మొదటి విడత ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, వివిధ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. మంత్రులు, అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని, అప్పుడే రెండో విడత యాత్రపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని సీఎం రేవంత్ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్స్ పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా సన్నబియ్యం స్కీమ్ ప్రభుత్వానికి గేమ్చేంజర్‌లా మారిందని మహేశ్‌గౌడ్ వివరించారు. రెండో విడత పాదయాత్రలో ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లాలని, లోకల్ బాడీ ఎన్నికలకు ఈ యాత్ర బూస్టింగ్‌ఇచ్చేలా ఉండాలని సీఎం సూచించారు.

**వారం, పదిరోజుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ**

లోకల్బాడీ ఎన్నికల నేపథ్యంలో కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు మిగిలిన నామినేటెడ్పోస్టులను మరోవారం, పది రోజుల్లో భర్తీ చేయాలని రేవంత్‌రెడ్డి, మహేశ్కుమార్ గౌడ్ నిర్ణయించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న పలు కార్పొరేషన్, ఫెడరేషన్, కమిషన్‌కు సభ్యులను నియమించే కసరత్తు ఇప్పటికే తుది దశకు చేరినట్లు చర్చకు వచ్చింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 2 నుంచి 3 డైరెక్టర్ పదవులు దక్కాలని, అందులో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయం పాటించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

## నేను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నదమ్ములం అనే విషయం హైకమాండ్ కు తెలియదా? కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనం**
**తనకు పదవి రాకుండా అడ్డుకుంటున్నది ఎవరని మండిపాటు**
**తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తనకు మంత్రి పదవి రాకపోవడంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి దక్కకుండా అడ్డుకుంటున్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. తనను పార్టీలోకి తీసుకున్నప్పుడు తాను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నదమ్ములం అనే విషయం పార్టీ హైకమాండ్ కు తెలియదా? అని అసహనం వ్యక్తం చేశారు. అన్నదమ్ములం ఇద్దరమూ సమర్థులం అయినప్పుడు... ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేముందని ప్రశ్నించారు. కొంత ఆలస్యమైనా ఓపికపడతానని, కానీ, తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చారని... ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య, ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా పరిస్థితి ఉందని రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకు




ముగ్గురు మంత్రులు ఉన్నప్పుడు... 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటని ప్రశ్నించారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా చేసిన తాను మంత్రి పదవికి అన్ని విధాలా అర్హుడినని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ముగిసిన మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 12

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో డిపిసిసిచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ ముగిసింది. ఈ నెల 16/17న పీఏసీ సమావేశం ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ సమావేశంలో మెజారిటీ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని 42% బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్‌ల పోస్టుల నియామకాలను సాధ్యమైనంత త్వరగా ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.



# విద్యాబోధనలో వినూత్న బోధనా పద్ధతులు పాటిద్దాం

## కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ మంగళవారం ఉదయం 11.30నిమిషాల సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ.సందర్భంగా.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దండు శేఖర్ బోధిస్తున్న 5వ తరగతి తెలుగు మన జెండా పాఠ్యాంశాన్ని పరిశీలించారు. తరగతి బోధనలో విద్యార్థులతో పలకరింపు, శీర్షిక ప్రకటన,ధ్వని గుర్తింపు,అక్షర గుర్తింపు,విభిన్న ప్రశ్నలతో పాఠ్యాంశ వివరణను ఆసక్తిగా తిలకించి, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ యందు వివరాలు నమోదు చేశారు. తదనంతరం విద్యార్థులతో మన జెండా పాఠ్యాంశం గురించి వివిధ ప్రశ్నలు అడిగే సమాధానాలు రాబట్టి అభినందించారు. విద్యార్థులచే పఠనం చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల తనిఖీలో భాగంగా పరిశీలించిన అంశాలు తరగతి బోధన ఏఐ నిర్వహణ-రికార్డు లైబ్రరీ నిర్వహణ-రికార్డు భవిత కేంద్రం వివరాలు-రికార్డు పిటియం నిర్వహణ-రికార్డు ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాల రికార్డు మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డు: స్టాక్, బిల్, టేస్ట్ రిజిస్టర్స్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ విద్యార్థుల హాజరు రిజిస్టర్స్ సూచించిన అంశాలు వర్క్ బుక్, నోట్ బుక్ కరెక్షన్స్ విధిగా చేయాలి టి యల్ యం విరివిగా వాడాలి. పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య-243, ఉపాధ్యాయుల సంఖ్య-05 ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్,ఆస్మా నిషాత్,పద్మావతమ్మ మరియు పాఠశాల సిబ్బంది యండి సోఫీ, శివమ్మ,మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ తదితరులు ఉన్నారు..

# ఉద్ధృతంగా పారుతున్న వాగు. ఆగిన స్కూల్ బస్సు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని కర్ని, చిట్యాల గ్రామాల మధ్య ఉన్న వాగు సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఉ ప్పొంగి పారుతుంది. దీంతో మంగళవారం పాఠశాల బస్సు మధ్యలో ఆగిపోయింది. గ్రామస్థులు బస్సును తోశారు. రాకపోకలు నిలిచిపోవడంతో పాఠశాల, కళాశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఎత్తైన వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


# తాసిల్దార్ కార్యాలయం సర్వేయర్ సునీల్ పై ఏసీబీ దాడులు



**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12**

పెద్దపెల్లి తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పై ఏసీబీ అధికారుల దాడి. భూమి సర్వే చేసి పంచనామ ఇవ్వడానికి బాధితుని నుండి తన అసిస్టెంట్ తో 10 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా వసూలు చేసిన సర్వేయర్ సునీల్.

# వికారాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ సోదాలులంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన మహిళా ఉద్యోగి




**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12**

తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు.

లేటెస్ట్ గా ఆగస్టు 12న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు సోదాలు చేయగా ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది మహిళా ఉద్యోగి సుజాత. కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది సుజాత.

కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్? ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్?ఫ్రీ నంబర్?ను, వాట్సాప్? నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు...

# భద్రాచలం నుండి వెంకటాపురం బస్సు సౌకర్యం కల్పించాలి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి



**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఆగస్టు 12**

మంగళవారం రోజు వెంకటాపురం మండలం సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ భద్రాచలం వెళ్లి ఆర్టీసీ డిపో మేనేజర్ బి తిరుపతి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది మరియు అసిస్టెంట్ మేనేజర్ రామయ్యని కలవడం జరిగింది గత రెండు నెలలుగా ఆర్టీసీ సర్వీసులు లేక వృద్ధులు, అనారోగ్య బారిన పడిన వారు మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రావాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని రావాల్సి వస్తుంది ఎదిర, ఆలు బాక, అబ్బాయి గూడెం, సూర వీడు ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆలు బాకా పాఠశాలకు రావడం జరుగుతుంది కానీ పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం లేక చదువుకోలేక రోజుకు 100 రూపాయలు నుండి 150 రూపాయలు ఖర్చు వస్తుందని పాఠశాలకు రాలేకపోతున్నారని వారు డిమాండ్ చేశారు. ఆర్టిసి డిపో మేనేజర్ వెంటనే స్పందించి నాలుగు బస్సులు వెంకటాపురం కి వేచినారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భద్రాచలం మాజీ మండల అధ్యక్షులు ములి శెట్టి రామ్మోహన్ నాయుడు,నేటి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల కోసం రైతులు పడిగాపులు,చెప్పుల లైన్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12**

మళ్ల కాంగ్రెస్ వస్తే సరిగ్గా ఇదే జరుగుతుందని కెసిఆర్ ముందే చెప్పిండు నేడు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కెసిఆర్ చెప్పిన మాటలకు అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ మాయమాటలు నమ్మిన రైతన్నలు నిండా మునిగి గోస పడుతున్నారు

# నారాయణపేటలో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం

## సమైక్యత.సామరస్య సందేశంతో నారాయణపేటలో సద్భావన జ్యోతి యాత్ర



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ బ్రిడ్జ్ నుంచి జిలాల్పూర్ వరకు ఘనంగా సాగిన సద్భావన జ్యోతి యాత్ర

ప్రజా సమైక్యతకు ప్రతీకగా, కుల-మతాల మధ్య సామరస్యానికి చిహ్నంగా, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సద్భావన స్ఫూర్తిని పునరుద్ధరించే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర ఈరోజు మంగళవారం ఉదయం 11 గంటలకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుండి కృష్ణ మండలం టై రోడ్ గుండా, మక్తల్ మున్సిపల్ టౌన్ ద్వారా నారాయణపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశించింది.

జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి యాత్రకు నాంది పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ

"స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి సద్భావన సందేశం దేశంలోని ప్రతి హృదయంలో నిలిచిపోవాలి. దేశ ఏకత్వం, సామరస్య భావన కోసం మనమంతా ఒక్కటై ముందుకు సాగాలి. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరం సమానంగా జీవించే సమాజం కోసం సద్భావన స్ఫూర్తిని కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర జాతీయ అధ్యక్షుడు దొరై తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి గారు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్ర శెట్టి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ/వార్డు అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై యాత్రకు ఘన స్వాగతం పలికారు.

కృష్ణ బ్రిడ్జ్ వద్ద స్వాగతం అనంతరం, బైక్ ర్యాలీ రూపంలో యాత్రను కొనసాగించి, చివరగా కర్ణాటక సరిహద్దు జిలాల్పూర్ గ్రామం వద్ద వీడ్కోలు పలికారు.

# లాయర్ దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12**

బీఆర్ఎస్ హయాంలో సంచలనం సృష్టించిన లాయర్ గట్టు వామనరావు, ఆయన భార్య నాగమణి హత్య కేసును సీబీఐకి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లా మంథనిలో ఈ హత్యలు జరిగాయి. పట్టపగలు, నడి రోడ్డు మీద జరిగిన హత్య జరిగింది. కిరాయి హంతకులు ఇష్టం వచ్చినట్లుగా నరికి చంపేశారు. వామనరావు చనిపోయే ముందు మాట్లాడిన మరణ వాంగ్మూలం వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియో ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కి పంపించారు. ఇది అసలైన వీడియోగా FSL నిర్ధారించింది. వామనరావు మరణ వాంగ్మూలంలో పుట్ట మధు పేరును ప్రస్తావించారు. ఆయన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే. గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు చేతిలో ఓడిపోయారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వామనరావు హత్యకు సంబంధించిన సాక్ష్యాలు స్పష్టంగా ఉన్నా దర్యాప్తు నిష్పాక్షికంగా జరగలేదన్న ఆరోపణలు వచ్చాయి. కేసును సీబీఐకి ఇచ్చినా అభ్యంతరం లేదని ప్రస్తుత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించడంతో, వాంగ్మూలం వీడియోలోని వివరాలు, ఆ వీడియోలో పేర్లు చెప్పిన వారు ఇబ్బందుల్లో పడే అవకాశంఉంది.పుట్ట మధుకర్ పై అనేక కేసులు, వివాదాలు ఉన్నాయి. ఆయన లాయర్ దంపతుల హత్య జరిగిన తర్వాత చాలా కాలంఅజ్ఞాతంలో ఉన్నారు. ఇతర పార్టీల్లోనూ చేరుతారన్న ప్రచారం జరిగింది. చివరికి బీఆర్ఎస్‌లోనే ఉన్నారు.

# విశాఖపట్నం బస్టాండ్‌లో ప్లాట్ ఫామ్ పైకి దూసుకెళ్లి, మహిళను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12**

బస్టాండ్ పిల్లర్‌కి, బస్సుకి మధ్యలో నలిగిపోయి మృతి చెందిన మహిళ మృతురాలు విజయనగరంజిల్లా ఎస్.కోట మండలం పోతనాపల్లికి చెందిన గేదెల ముత్యాలమ్మ(45)గా గుర్తింపు వైజాగ్-ద్వారకానగర్‌బస్టాండ్‌లోనిన్న జరిగిన దుర్ఘటన.

# అలెం బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి





తాడ్వాయి మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 12

మంగళవారం రోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ అలెం బాలరాజు గత కొన్ని రోజులక్రితం ఆత్మహత్య చేసుకోగ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ ఛైర్పర్సన్ / ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి మంగళవారంరోజు కాల్వపల్లి లోని వారి స్వగృహనికి వెల్లి అలెం బాలరాజు కుటుంబాన్ని పరామర్శించి శోకసంద్రంలో ఉన్నా వారి కుటుంబానికి మనోధైర్యాని ప్రసాధించాలని ఆ దేవుణ్ణి ప్రార్ధించారు కార్యక్రమం లో భాగంగా వారి వెంట తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, పీరీల చెల్లమయ్య, కొప్పుల జగన్ బడే సతీష్,ఏడవల్లి మధు, ఎండీ రఫీక్, ఎట్టి జగదీష్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, లింగాల వెంకటేష్, ప్రసాద్ చారీ, మేడారం గ్రామకమిటి అధ్యక్షులు పీరీల నరేష్, మాజీ ఉపయోగం సర్పంచ్ యాలం మురళి, యూత్ నాయకులు చిడం సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పిగన్నవరం : రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ గిడ్డి సత్యనారాయణ అన్నారు. సంక్షోభంలోనూ, సంక్షేమంలోనూ కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉ ంటుందన్నారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాలు విజయోత్సవం సందర్భంగా మంగళవారం పి.గన్నవరం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం నుంచి అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు అన్నదాత సుఖీభవ అంటూ నినాదాలతో ఎంఎల్ఏ ఆధ్వర్యంలో సుమారు 100 ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

# వీధి కుక్కలు దాడిలో మరణించిన కోట్ల అధిపతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12**

అత్యంత విచారకరమైన (వాగ్ బక్రి టీ పౌడర్ యజమాని) పరాగ్ దేశాయ్, 2,000 కోట్ల విలువైన ఆస్తుల యజమాని మరియు 60 దేశాలలో వ్యాపారాన్ని విస్తరించి ఉన్నాడు, ఉదయం నడకలో వీధికుక్కలు అతనిపై దాడి చేశాయి. వాటి నుండి తప్పించుకునే ప్రయత్నంలో, అతను జారిపడి, తలపై పడి, మెదడులో రక్తస్రావం అయ్యాడు. అతను అపస్మారక స్థితిలో పడి ఉండగా, కుక్కలు అతన్ని మరింత కరిచాయి. 7 రోజులు ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడిన తర్వాత, అతను 49 సంవత్సరాల వయస్సులో విచారకరంగా మరణించాడు. దయచేసి వీధికుక్కల పట్ల జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సందేశాన్ని అందరికీ షేర్ చేయండి. నిజంగా విషాదకరమైన మరియు హృదయ విదారకమైన సంఘటన. ప్రతి ఒక్కరూ చదవాలి మరియు అప్రమత్తంగా ఉండాలి - వీధికుక్కల నుండి మిమ్మల్ని మరియు ఇతరులను రక్షించుకోండి.

# లేడీ అఘోరీకి బెయిల్ మంజూరు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 12**

తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన లేడీ అఘోరీ శ్రీనివాస్‌కు సోమవారం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 10వేల జరిమానాతో సహా షరతులతో కూడిన బెయిల్‌ను ఇచ్చింది. దాంతోపాటు ప్రతి గురువారం కొత్తపల్లి పీఎస్‌లో హాజరు కావాలని ఆదేశించింది. దీంతో అఘోరీ శ్రీనివాస్ మంగళవారం జైలు నుంచి విడుదల కానున్నాడు. కరీంనగర కొత్తపల్లికి చెందిన ఓ యువతి తనపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని కేసు పెట్టిన విషయం తెలిసిందే.

# పంచాయతీ కార్యదర్శులపై అధికారుల కొరడా11 మందిపై వేటు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12**

డైలీ శానిటరీ రిపోర్టులో తప్పుడు హాజరు నమోదు చేసినందుకు మహబూబ్ నగర్ జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథి 11 మంది పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఇద్దరు కార్యదర్శులను విధుల నుంచి తొలగించగా, మరో నలుగురిని సస్పెండ్ చేశారు. మిగిలిన ఐదుగురికి చార్జి మెమోలు జారీ చేశారు. తొలగించబడిన వారిలో చిన్నవార్వాల్, వెంకంపల్లి కార్యదర్శులు ఉన్నారు. కొండాపూర్, పొన్నకల్, చంద్రాస్ పల్లి, గంగాపూర్ కార్యదర్శులు సస్పెండ్ చేయబడ్డారు.

# సిహెచ్‌సిలో అరుదైన శస్త్రచికిత్స

గండేపల్లి : స్థానిక సిహెచ్‌సిలో అరుదైన శస్త్రచికిత్స జరిగింది. మంగళవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు గొర్రెల మావుళ్ల అబ్బాయి, గొర్రెల సాత్విక్ మేడ మీద ఆడుకొంటున్నారు. వీరిలో గొర్రెల సాత్విక్ కాలు జారీ స్లాబు ఊస మీద పడిపోయాడు. ఆ ఊస కుడి మర్మావయువంలోకి చొచ్చుకుపోవడంతో తీవ్ర గాయం అయింది. వెంటనే కుటుంబీకులు గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో ఉన్న సిహెచ్‌కి ఆ బాలుడిని తరలించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టి.ప్రణీత్, డాక్టర్ పి.వినూష ఆ బాలుడి మర్మావయువాన్ని తొలగించకుండా అరుదైన శస్త్ర చికిత్స చేశారు.

# గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా చూడాలి: రాష్ట్ర జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి



**నివాస్ న్యూస్ పాల్వంచ 12 ఆగస్టు 25**

అడవులలో గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా జీసీసీ డిర్ డిపోలకే అందించే విధంగా జిసిసి సిబ్బంది కృషిచేసి వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తే జిసిసి డిఆర్ డిపోలన్నీ లాభాల బాటలో నడుస్తాయని తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. మంగళవారం నాడు పాల్వంచలోని జిసిసి కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి జిసిసి మేనేజర్లు మరియు ఉద్యోగులు, జిసిసి హెల్పర్ల పనితీరుపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీ ద్వారా నడపబడుతున్న పెట్రోల్ పంపులు మరియు డిఆర్ డిపోలు సక్రమంగా నడిచేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, అడవులలో దొరికే ఇప్పపువ్వు, ఇప్పబద్దలు సీజన్ ఉన్నప్పుడే ముమ్మరంగా సేకరించాలని, జిసిసి ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో కమర్షియల్ గా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,మార్కెటింగ్ సౌకర్యం విరివిగా ఉన్న పాల్వంచలో ఇటువంటి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా అడవిలో సేకరించే ప్రతి అటవీ ఫలాలు ఇటువంటి కాంప్లెక్స్ అమ్మకాలు జరుపుకుంటే జిసిసిలు లాభాల బాటలో నడుస్తాయని,ఉద్యోగులకు కూడా వేతనాల పరంగా ఇబ్బందులు ఉండవని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ జీసిసి పరిధిలో నడుస్తున్న డి ఆర్ డిపోలు చాలావరకు మరమ్మత్తులు చేయవలసి ఉన్నాయని, ఇక్కడ పెట్రోల్ పంపు నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కానీ ఎన్ఓసి ప్రతిపాదనలు రాకపోవడం వలన నిర్మాణం ఆగిపోయిందని,ఇప్పపువ్వు మరియు ఇప్పబద్దల ద్వారా రా మెటీరియల్ అనగా ఇప్ప నూనె తయారు చేయడానికి ఎవరైనా గిరిజనులు ముందుకు వస్తే ఐటీడీఏ ద్వారా నూనె తీసే యంత్రాలు అందించడానికి సహకరిస్తామని,డి ఆర్ డిపోలు మరియు పెట్రోల్ పంపు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన జీసీసీ చైర్మన్ కు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం జిసిసి సమ్మయ్య, మేనేజర్ జయరాజ్, రాము, నరసింహారావు, కార్యాలయం ఉద్యోగులు, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరో 476 పార్టీల రద్దుకు ఈసీ చర్యలు జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి 26 పార్టీలు!




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12**

చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది

# శ్రీదేవి జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో వేడుకలు...





**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

శ్రీదేవి జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కిస్మత్‌పూర్‌లోని ఆదర్శ అనాథాశ్రమంలో వేడుకలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా అవసరమైన కిరాణా సరుకులు మరియు గృహోపకరణాలను అందజేశారు. అనాథాశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారి జీవన శైలిని తెలుసుకునేలా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాయి కుమారి,వందన-సంతోష్ దంపతులు, వంశీ, శ్రీకాంత్ పాల్గొన్నారు....

# గుక్కెడు నీళ్లకు పుట్టెడు కష్టాలు ఈ గిరిజనుల పాపం ఎవరికి తగులుతుందో

**మోతె గ్రామ పంచాయతీ చింతకుంట గిరిజన గ్రామ ప్రజల గొంతు తడిపే నాయకుడు లేడా ఇంత అధునాతన యుగంలోకూడా త్రాగు నీరు కోసం వాగులు వంకల్లోని సెలిమల పై ఆధార పడుతున్నారు అంటే ఆ గ్రామ గిరిజనులు ఎంత దుర్భరమైన జీవితం గడుపుతున్నారో నాయకులందరూ ఆలోచించాల్సిన విషయం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతెపట్టి గ్రామ పంచాయతీ లో గల చింతకుంట గిరిజన గ్రామ ఆదివాసీల కష్టాలు వర్ణనాతీతం. సరైన రోడ్డు సదుపాయం లేదు, కనీసం అంగన్వాడీ కేంద్రం కూడా లేదు.. అయినా ఎవరినీ ఆశ్రయించకుండా వారి బాధలు వారు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారు.. కానీ వారిది ఒక్కటే తీరని కోరిక అదీ గుక్కెడు మంచినీటి కోసం. అసలే వర్షాల కాలం అందులో అంతుపట్టని రోగాలు కేవలం కలుషిత త్రాగునీటి ద్వారానే ప్రబలే అవకాశం ఉంది.ఆ ఆదివాసీ గిరిజనులు త్రాగటానికి మంచినీరు కావాలి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా. నాయకులు గానీ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడని వైనం. కలుషిత నీటితో కలరా వంటి అతిసార వ్యాధులు ప్రబలుతున్న ఈ తరుణంలో చంటి పిల్లలతో, వయసు మీద పడ్డ ముసలివాళ్లతో జీవనం గడుతున్నారు.. పిల్లకు, పెద్దవాళ్ళకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలా అనేక రకాల సమస్యల వలయంలో కూరుకుపోయిన ఈ చింతకుంట గిరిజన గ్రామ ఆదివాసీల పక్షాన నిలబడే ఒక్క ఆదివాసీ నాయకుడి కోసం వేచి చూస్తున్న గిరిపుత్రులు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తమ గోడును విని తమ కోసం వస్తారని ఆ గ్రామ ప్రజలకు మంచినీటి కష్టాలు తీరుస్తారని వేచి చూస్తున్న చింతకుంట గ్రామ ఆదివాసీ గిరిజనులు

# ఆస్తి కోసం కన్నతల్లిపైనే కొడుకు కత్తితో దాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తల్లి మృతి

**ఏలూరుజిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12**

తల్లి లక్ష్మీనరసమ్మపై కత్తితో దాడి చేసిన కుమారుడు శివాజీ నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆస్తి కోసం కన్నతల్లిపైనే కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో చోటుచేసుకుంది. కొడుకు చేతిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తల్లి మృతి చెందింది.




వివరాల్లోకి వెళితే.. లక్ష్మీనరసమ్మ భర్త పిల్లలు చిన్నప్పుడే చనిపోవడంతో, ఆమె కొయ్యలగూడెంలో రహదారి పక్కన కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. ఏడేళ్ల క్రితం కుమారుడు శివాజీకి వివాహం కాగా, అనంతరం అతడు అత్తగారి ఊరైన ఎల్ఎన్‌డీ పేటకు వెళ్ళిపోయాడు. కుమార్తెకు కూడా వివాహం అయి వెళ్లిపోవడంతో లక్ష్మీనరసమ్మ ఒంటరిగా ఉంటూ కూరగాయలు అమ్ముకుంటూ జీవనం గడుపుతోంది.

అయితే, శివాజీ కొంతకాలంగా తమకున్న ఇల్లు అమ్మి డబ్బులు ఇవ్వాలని తల్లిపై ఒత్తిడి తెచ్చేవాడని మృతురాలి బంధువులు తెలిపారు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం తల్లీ కొడుకుల మధ్య వాగ్వాదం జరిగి రెండుసార్లు కర్రతో లక్ష్మీనరసమ్మను కొట్టి గాయపరిచాడు. ఆస్తి అమ్మి డబ్బులు ఇవ్వడానికి లక్ష్మీనరసమ్మ అంగీకరించకపోవడంతో ఆదివారం పట్టపగలే అందరూ చూస్తుండగా కత్తితో ఆమెపై దాడి చేశాడు.

తల, మెడతో పాటు శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో ఆమె కుప్పకూలిపోయింది. స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నిన్న ఆమె మృతి చెందింది. తల్లిపై కత్తితో దాడి చేసి ఆమె మరణానికి కారణమైన నిందితుడు శివాజీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం. మాజీ ఎమ్మెల్సి కొండా మురలీధర్ .

**భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం "నేనున్నాను"......**
**అంటూ లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కొండా మురళీధర్ రావు ....**
**కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు....**
**వరదల వలన ముంపుకు గురైన బాధితులను తక్షణమే**
**సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించిన కొండా మురళీధర్ రావు .**





**తేది: 12-08-2025 వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం నుంచి కొండా గారు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32 వ డివిజన్లోని బిఆర్ నగర్, NNనగర్ , 40వ డివిజన్ డీకే నగర్ , 35వ డివిజన్ మైసయ్య నగర్ , 38వ డివిజన్ లోని ఖిలా అగర్తలా చెరువు, 27వ డివిజన్ కొండా పటేల్ కాలనీ, 27వ డివిజన్ పెద్ద అండర్ బ్రిడ్జ్ , 28వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీటిని స్థానిక వరంగల్ మున్సిపల్ సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు..

# మార్కాపురం బస్టాండు బురదమయం

మార్కాపురం : ప్రస్తుతం మార్కాపురం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా కొనసాగుతోంది. రేపోమాపో జిల్లా కేంద్రం కూడా కాబోతోందని ప్రచారం జరుగుతోంది. ఆ స్థాయిలో మాత్రం సౌకర్యాలు లేకుండా పోయాయి. ప్రధానంగా ప్రయాణికులు రాకపోకలు సాగించే మార్కాపురంలోని ఎపిఎస్ ఆర్‌టిసి బస్టాండులో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. మార్కాపురం ఆర్‌టిసి బస్టాండుకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటోంది. పశ్చిమ ప్రకాశంలోని ఐదు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉంది. శ్రీశైల పుణ్యక్షేత్రానికి యాత్రికులు రైలు మార్గం ద్వారా పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చినవారంతా మార్కాపురంలోని ఆర్‌టిసి బస్టాండుకు చేరుకోవాల్సిందే. డివిజన్ పరిధిలోని ప్రజలు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నరు వంటి నగర ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్రయాణికులతో ఆర్‌టిసి బస్టాండు రద్దీగా ఉంటోంది. ఆర్‌టిసి బస్టాండులో ఏర్పాటు చేసిన బెంచీలు, కుర్చీలు 50 మందికి సరిపడా మాత్రమే మిగిలిన వారంతా నిలబడాలి లేదంటే అటుఇటు తిరుగుతూ ఉండాల్సిందే. వర్షం కురిసిన సమయాల్లో బస్టాండు వరకు మాత్రమే నిల్చునేందుకు అవకాశం ఉంది. మిగిలిన ప్రాంగణం అంతా ఓపెన్‌గా ఉంటుంది. ప్రాంగణంలో అత్యధిక భాగం మట్టితో చదును చేసినదే. సిమెంటు ఫ్లోరింగ్ చేయలేదు. మట్టితో చదును చేసిన ప్రాంగణం కావడంతో గుంతలు పడ్డాయి. వర్షాల సమయంలో ఆ గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోతోంది. ప్రాంగణం అంతా బురదమయంగా మారుతోంది. వారం రోజులైనా నీరు ఇంకకపోవడంతో దుర్వాసన వెలువడుతోంది. నిలిచిన నీటితో పాటు అపరిశుభ్రత కారణంగా దోమలు అధికంగా ఉంటున్నాయి.

# భావితరాలకు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలి : ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్

## శ్రీ సాయి రామ్ పుట్టిన రోజు మొక్కను బహుమతిగా అందజేసిన భద్రాచలం ఎంవీఐ



నివాస్ న్యూస్ పాల్వంచ

కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు యం.బాలు నాయక్ కు భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య. ప్రకృతి హరిత దీక్షలో భాగంగా తన కుమారుడు శ్రీ సాయి రామ్ పుట్టిన రోజు సందర్భంగా బాదం మొక్కను బహుమతిగా అందజేశారు. ఆ మొక్కను మోడల్ స్పోర్ట్స్ స్కూల్ పిఈటి దొడ్డ అంజయ్య విద్యార్థులు కలిసి పాఠశాల మైదానంలో మొక్కను నాటారు. అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు సపవత్ బాలు,స్వరూప రాణి,సుక్యా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ..సమస్త మానవాళికి మనుగడకు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో.. తమ పుట్టిన రోజు,పెండ్లి రోజున, ఏదైనా శుభకార్యం రోజు..ఒక మొక్క నాటి.. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. పిల్లలకు ఆస్తులతో పాటు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలని ఆయన అన్నారు.

# అతి భారీ వర్షాలు 72 గంటలు అలర్ట్‌గా ఉండాలి సీఎం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణకు అతి భారీ వర్ష సూచనతో సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో అతి భారీ భారీ వర్షాల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం CM వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాలు ప్రజల్ని అలర్ట్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఏం జరిగినా, కంట్రోల్ రూమ్‌తో కమ్యూనికేషన్ ఉండాలని హెచ్చరించారు. వచ్చే 72 గంటలు అలర్ట్‌గా ఉండాలని.. టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు.

# పెద్ద ఎత్తున రహదారులను అభివృద్ధి చేస్తాంభట్టి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణలో పెద్ద ఎత్తున రహదారులను అభివృద్ధి చేస్తామని రెండవ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్ లో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమంలో హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (హెచ్ ఏ ఎం) విజన్ డాక్యుమెంట్ ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ప్రతి గ్రామాన్ని మండల కేంద్రానికి, ప్రతి మండలాన్ని జిల్లా కేంద్రానికి, ప్రతి జిల్లాను రాష్ట్ర రాజధానికి కలిపే విధంగా రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. హ్యామ్ రోడ్డు పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తామన్నారు.

# గుంటూరులో కుండపోత

గుంటూరు జిల్లా ప్రతినిధి : బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా గురటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుండపోతగా, పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బుధవారం అల్పపీడనం పూర్తి స్థాయిలో ఏర్పడితే రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు రెండు జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో వరద ప్రభావం కూడా పెరిగే అవకాశం ఉంది. మంగళవారం రాత్రి సాగర్ జలాశయానికి 1.86 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద పోటు పెరుగుతోంది.

# రాష్ట్రపతికి రాఖీ కట్టిన రైతు కూతురు సౌమ్య



ఢిల్లీ/హైదరాబాద్ వివాస్ న్యూస్ ఆగస్టు 12

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు కుమార్-కావ్య దంపతుల కుమార్తె సౌమ్య, ఎల్లంపల్లి కేజీబీవీ విద్యార్థిని, రాఖీ పండుగ సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపింది. ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన పాఠశాల యాజమాన్యం, ముఖ్యంగా ప్రిన్సిపాల్ లతకు తల్లిదండ్రులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత



హైదరాబాద్ నివాస్ న్యూస్ఆగస్టు 12

హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మంగళవారం భారీగా గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్ నుంచి ఇండిగో ఎయిర్ వేస్‌లో వచ్చిన మహిళ దగ్గర కస్టమ్స్ అధికారులు 13.3కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కాగా గత నెల కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40కోట్లు విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# రజనీకాంత్ 'కూలీ' సినిమా టికెట్ రేట్ల పెంపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

హీరో రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన 'కూలీ' సినిమా టికెట్ రేట్ల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతిచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లో 75 రూపాయలు, మల్టీప్లెక్స్‌లో 100 రూపాయలు అదనంగా పెంచుకోవడానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 14 నుంచి 23 వరకు టికెట్ల పెంపునకు అనుమతి ఇచ్చింది. దీంతోపాటు కూలీ సినిమా అదనపు షోలకు అనుమతిచ్చింది. ఈ మేరకు 14న ఉదయం కూలీ చిత్రం బెనిఫిట్ షో వేయనున్నారు.

# త్వరితగతిన పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

మొత్తం పొడవు 1396 మీటర్లకు 500 మీటర్ల నిర్మాణం పూర్తయింది. 3 ట్రెంచ్ కట్టర్లు, 3 గ్రాబర్లతో శరవేగంగా డయాఫ్రంవాల్ నిర్మాణ పనులు.. 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా శరవేగంగా నిర్మాణ పనులు. స్వయంగా సీఎం విడుదల చేసిన షెడ్యూల్ కు అనుగుణంగా పనులు.. వరదల సమయంలో కూడా పనులకు ఆటంకం కాకుండా నిర్మాణం. ఎగువ కాఫర్ డ్యామ్ ను బలోపేతం చేసేలా బట్రస్ డ్యామ్ నిర్మాణం. ఇప్పటికే 90 శాతానికి పైగా పూర్తయిన బట్రస్ డ్యామ్ నిర్మాణ పనులు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం : మంత్రి నిమ్మల రామానాయుడు

# వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో బంజారా తీజ్ ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్న బంజారా నాయకులు...

హనుమకొండ జిల్లా 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈనెల 12 నుండి 21 వరకు హనుమకొండ లోని వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే బంజారా తీజ్ ఉత్సవాల ఏర్పాట్లను బంజారా నాయకులు పర్యవేక్షించారు. ఈ ఉత్సవంలో బంజారా ఉద్యోగులు విద్యావంతులు, బంజారా కుటుంబాలకు చెందిన మహిళలు, బాలికలు అత్యాధిక సంఖ్యలో పాల్గొని తీజ్ ఉత్సవాలను జయప్రదం చేయాలని బంజారాల ఐక్యతను చాటుకోవాలని ఈ సందర్భంగా వికాస్ నగర్ బంజారా తీజ్ నిర్వహణ కమిటీ కన్వీనర్ వీ ఎన్ నాయక్ కోరినారు. గత 8 సంవత్సరాలుగా వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో బంజారాలు ఎంతో ఐక్యతతో తీజ్ ఉత్సవాలను నిర్వహించుకుని ఐక్యతను చాటు ఉన్నారు చరిత్ర ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కనుక బంజారా కుటుంబాలు 12లోగా తమ పేర్లను నమోదు చేసుకొని ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరినారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, ధరంసోత్



అనసూయ, బానోత్ సోనీ, బానోత్ పార్వతి, గూగుల్లోత్ గోపిసింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, భూక్య కిరణ్ నాయక్, బానోత్ దిలీప్ నాయక్, బానోత్ కిరణ్ నాయక్, జాటోత్ సమూలాల్ నాయక్, బానోత్ సందీప్ నాయక్, బానోత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# గుండ్ల సింగారం గ్రామం లో తీజ్ ఉత్సవాలు...



వరంగల్ జిల్లా ఆగస్టు, 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

హనుమకొండ మండల్ గుండ్ల సింగారం గ్రామం లో తీజ్ ఉత్సవాలు మంగళవారం రోజున నుండి మొదలవుతుంది తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మరియు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్ మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగ్ లాల్ ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్ నునావత్ జవహర్ లాల్ మూడవత్ రామచంద్రు నాయక్ గుగులోతు హనుమంతు భూక్య మోహన్ నాయక్ మాలోతు పులి గుగులోతు శ్రీనివాస్



అజ్మీరా వెంకటేష్ శ్రీను ఈశ్వర్ భూక్య మురళి బోడ రాజేందర్ ధర్మానాయక్ వెంకయ్య నాయక్ ఈశ్వర్ సింగ్ చోక్లా నాయక్ లాలూ నాయక్ కిషన్ మంజీ నాయక్ శంకర్ శ్రీనివాస్ వెంకన్న బానోత్ హరిలాల్ రాందాస్ పాన్య నాయక్ రమేష్ నాయక్ రాజు నాయక్ దేవ్ సింగ్ నాయక్ బాలు నాయక్ రవినాథ్ జాట్ మాల్ నాయక్ పతాన్ నాయక్ తారాచంద్ హరి సింగ్ నాయక్ శివాని స్వాతిక మొదలైన వారు పాల్గొనడం జరిగింది కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులందరూ నిర్ణయించడం జరిగింది. కావున మంగళవారం రోజు సాయంత్రం 6 గంటల నుండి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని కోరడం జరిగింది

# సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసు సిట్ కు అప్పగించాం నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసును సిట్ కు బదిలీ చేసినట్లు నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. ఆగస్టు 12న ఆమె మీడియాతో మాట్లాడుతూ...జులైలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు చెప్పారు. ఈ కేసులో మొదట 8 మందిని, తర్వాత 16 మందిని అరెస్టు చేశామని, అరెస్ట్ అయిన వారిలో వైద్యులు, ఏజెంట్లు ఉన్నారని తెలిపారు. రెండో కేసులో చనిపోయిన బేబీని చూపించి బాధితుల నుంచి రూ.10 నుంచి రూ.20 లక్షలు వసూలు చేశారని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాను నిలిపివేశామని, గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరుతో ఉన్న లైసెన్స్ నంబర్, లెటర్ హెడ్స్తో వీరు అక్రమాలు చేశారన్నారు. ఆమె ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశామన్నారు. సికింద్రాబాద్ లో సృష్టి సెంటరు అనుమతులు లేకుండానే నడిపిస్తున్నారని తెలిపారు. ప్రధాన ఏజెంట్ అయిన ధనశ్రీ సంతోషి మరికొందరిని సబ్ ఏజెంట్లుగా నియమించుకొని నెట్ వర్క్ విస్తరించిందని వెల్లడించారు. విశాఖ నుంచి పిల్లల వైద్యురాలు విద్యుల్లత, వైద్యులు రవి, ఉష వీరి కోసం పనిచేశారని




తెలిపారు. ఈ కేసులో సరోగసీ, అండదానం చేసే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారని, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మా వర్కర్లు కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసీ కోసం వచ్చిన తల్లిదండ్రులకు అప్పగించేవారన్నారు. మగ బిడ్డకు రూ. 4.5 లక్షలు, ఆడబిడ్డ రూ. 3లక్షల ధర నిర్ణయించారని తెలిపారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతులు ఉన్న వాటినే సంప్రదించాలని డీసీపీ సూచించారు...

# తిరుమలలో ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం, 17న ఉట్లోత్సవం

తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 12

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. ఆగస్టు 17న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్లను కొడుతూ భక్తులకు ఆనందాన్ని పంచుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.



# ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ఆటో కార్మికుల ధర్నా

గిద్దలూరు : ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆటో వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీనుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకంప్రవేశపెట్టడంతో ఆటో కార్మికుల ఉపాధిపై ప్రభావం పడుతోందని అన్నారు. ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని, ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయలుఇవ్వాలని,ఆటో కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటోల కొనుగోలుకు ప్రభుత్వమే బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ అప్పు రూ.3.5 లక్షల కోట్లు అని కేంద్రమే ఒప్పుకుందికేటీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందన్న రేవంత్ చెంప చెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందనని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు రూ. 8 లక్షల కోట్ల కాదని.. కేవలం రూ. 3. 5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్రమే ఒప్పుకుందని చెప్పారు. అప్పులపై రేవంత్ రెడ్డి - గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో నేడు నిరూపించబడిందన్నారు.

# స్త్రీ శక్తి పథకం


**ఈ నెల 15న కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించబోతోంది.**




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. తిరుపతి-తిరుమల మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాలకు తిరిగే అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచితం వర్తించదు. సూపర్ లగ్జరీ, ఆల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కండక్టర్లకు బాడీ వోర్న్ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యంగ్ స్టేట్ తెలంగాణ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అందులో భాగంగానే హైబ్రిడ్ యాన్యుటి మోడ్(హ్యామ్) రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం ప్రతి గ్రామాన్ని..మండల కేంద్రానికి,ప్రతి మండలాన్ని..జిల్లా కేంద్రానికి..ప్రతి జిల్లాను రాష్ట్ర రాజధానికి కలిపే విధంగా రోడ్ల నిర్మాణం.. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో 17 ప్యాకేజీలో 5190కి. మీ రోడ్లు వేయబోతున్నాం.. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో పెద్ద ఎత్తున మంచి రోడ్లు వేసుకోబోతున్నాం సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా అవసరమే కాబట్టి రోడ్లకు ప్రాధాన్యతనిస్తున్నాం.

# ఆశా వర్కర్లకు ప్రభుత్వం తీపి కబురు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12 ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఈరోజు జారీ చేసింది.

1.ప్రసూతి సెలవులు


మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇస్తారు.

2.వయస్సు పరిమితి

ఆశ వర్కర్ గా పనిచేయడానికి గరిష్ట వయసు 62 సంవత్సరాలు గా నిర్ణయించారు.

3.గ్రాచ్యుటీ (సేవా విరమణ చెల్లింపు)

సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50% అంటే 5,000 చెల్లిస్తారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

HM&FW Department- Accredited Social Health Activist (ASHA) Workers- Request for sanction of 180 days of paid maternity leave for the first two deliveries to Asha Workers and certain other benefits - Considered - Orders -Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (G.2) DEPARTMENT

G.O.Ms.No.94 Dated:12.08.2025

Read the following:

1) D.O.No.Z-15015/4/2017-NHM I, Dt.07.05.2018 of the Additional Secretary & Mission Director, NHM, MoH&FW, GoI.
2) G.O.Ms.No.87, HM&FW (G.2) Department, Dt.07.08.2019.
3) From the Commissioner, Health & Family Welfare, proposals through e-file No.2332529.

ORDER:

In the circumstances reported by the Commissioner of Health & Family Welfare in the e-file 3rd read above and after careful examination of the proposal, Government hereby order the following:-

i. To sanction (180) days of paid maternity leave for the first two deliveries for all ASHAs;
ii. To fix the upper age limit of ASHAs as (62) years; and
iii. Gratuity shall be paid to ASHAs as an end of service benefit @5,000/- (50% of monthly honorarium) per each completed year of service and subject to a maximum of Rs.1,50,000/-.

2. The Commissioner, Health & Family Welfare, Andhra Pradesh shall include an estimate of the annual gratuity liability to ensure appropriate budgetary provision while sending Budget estimates.

3. The Commissioner, Health & Family Welfare, Andhra Pradesh shall take necessary action in the matter accordingly.

4. This order issues with the concurrence of Finance Department vide their U.O.No.FIN01-60021/6/2018-FMU-HMFW-II-FIN(ComputerNo.535482), dt:04.08.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

M.T. KRISHNA BABU
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To

గరిష్టంగా మొత్తం ?1,50,000 వరకు ఇస్తారు.

ఇది రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందించడమే లక్ష్యం.

# కింజరపు వారసుడు వచ్చాడు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు పండంటి మగబిడ్డ జన్మించాడు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు

**10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**



శ్రీశైలం నివాస్ న్యూస్ ఆగస్టు 12

దోర్నాల సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణీకులు గాయాలపాలైన డ్రైవర్, ప్రయాణీకులను దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు ప్రమాదం జరిగి మూడు గంటలైనా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో, భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని వాహనదారుల ఆగ్రహం.

# టెన్త్ పరీక్షలపై ప్రభుత్వం కీలక నిర్ణయం ఇక ఆ పద్ధతిలోనే




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 12

తెలంగాణలో టెన్త్ పరీక్షల విధానంపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ పాత విధానంలోనే కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. పరీక్షలో 20 శాతం ఇంటర్నల్ మార్కులు కొనసాగించాలని నిర్ణయించింది. ఫైనల్ ఎగ్జామ్‌లో 80 శాతం మార్కులు, ఇంటర్నల్ లో 20 శాతం మార్కుల విధానం కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. గతంలో ఇంటర్నర్ ఎగ్జామ్స్ తీసివేయాలని ప్రభుత్వం భావించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాది కూడా ఇంటర్నల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని స్పష్టం చేసింది.

టెన్త్ క్లాస్ ఫైనల్ ఎగ్జామ్ కు సంబంధించి కొన్ని రోజుల క్రితం నిర్వహణ విధారం మార్పులు చేర్పులు చేయాలని ప్రభుత్వం భావించింది. అయతే.. ప్రభుత్వం దీనిపై మరో పునరాలోచన చేసింది. 20 శాతం ఇంటర్నల్ మార్కులు అలానే ఉంటాయని.. పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలోనూ ఇదే విధానం ఉన్న విషయం తెలిసిందే. ఇందులోనే మార్పులు చేయాలని ముందుగా భావించింది. తాజాగా ఓల్డ్ విధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ముందుగానే తెలియజేస్తే మంచిదనే అభిప్రాయాన్ని విద్యాశాఖ వ్యక్తం చేసింది. అందుకే ఎగ్జామ్ విధానంపై ఓ క్లారిటీని ఇచ్చింది.

# సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం.

**భారత్‌పై పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ తీవ్ర వాఖ్యలు ..ఖండించిన భారత్**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

ఫ్లోరిడా : అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారత్‌పై తీవ్ర వాఖ్యలు చేశారు.

పాక్ అణ్వాయుధ దేశమని, మేము మునిగిపోతున్నామని భావిస్తే సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామని రెచ్చిపోయారు. భారత్ సింధు నదిపై డ్యామ్‌లు నిర్మిస్తే క్షిపణులు ఉపయోగించి పేల్చేస్తామని బెదిరించారు.. ఫ్లోరిడాలోని టంపాలో ఆ దేశ ప్రవాసుల సమావేశం జరిగింది. దీనికి హాజరైన మునీర్ భారత్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కారు.. కాశ్మీర్ పాకిస్తాన్‌కు జీవనాధారమని, భారత్ అంతర్గత వ్యవహారం ఎంతమాత్రం కాదన్నారు. అది ఎప్పటికీ పరిష్కారం కాని అంతర్జాతీయ సమస్య అని, ఇటీవల జరిగిన భారత్ , పాక్ ఘర్షణల్లో తమ దేశం దృఢంగా, బలంగా బదులిచ్చిందని, ట్రంప్ మధ్యవర్తిత్వం బాగా ఉపయోగపడిందని ఆయన్ని ప్రశంసించారు. భారత్ దురాక్రమణ చేస్తే తగిన విదంగా బదులిస్తామని చెప్పుకొచ్చారు.అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం అనంతరం మునీర్ ఈ వాఖ్యలు చేయడం గమనార్హ

ఘాటుగా స్పందించిన భారత్

పాక్ ఆర్మీ అధికారి మునీర్ వాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి



రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ మునీర్ వాఖ్యలను ఖండించారు. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పునరుద్ఘాటించారు. ఢిల్లీ దేశ భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు. ఇలాంటి బెదిరింపులు పాక్ కు అలవాటేనన్నారు. అణ్వాయుధాలు ఉపయోగిస్తామని ప్రకటించడంపై తీవ్రంగా మండిపడ్డారు. సైన్యానికి ఉగ్రవాదులకు సంభందాలున్న పాక్‌లో అణ్వాయుధాలుండటం ప్రపంచానికే ప్రమాదమన్నారు. దీనిపై అంతర్జాతీయ సమాజం స్పందించాలన్నారు. అమెరికా నుండి మునీర్ ఈ వ్యాఖ్యలు చేయడం విచారకరమని, భారత్ అణు బెదిరింపులకు తల వంచదని జైస్వాల్ స్పష్టం చేశారు.

# అమెరికా చర్యలపై ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**మోదీ రూపంలో దేశానికి సమర్థ నాయకత్వం ఉందన్న సీఎం చంద్రబాబు**
**భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు - గుడ్ ఎకానమీ అన్న చంద్రబాబు**
**మన వారికి ఉద్యోగాలు ఇవ్వని దేశాలు అభివృద్ధి చెందలేవన్న చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన ఆర్థిక వ్యవస్థను 'డెడ్ ఎకానమీ' అన్నారని, ఎవరి ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీనో భవిష్యత్తు నిర్ణయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా సృష్టించేది తాత్కాలిక ఇబ్బందులు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మనది బలమైన ఆర్థిక వ్యవస్థ అని ఆయన స్పష్టం చేశారు. భారతీయుల సేవలు ప్రపంచానికి ఎంతో అవసరమని, మన వారికి ఉద్యోగాలు ఇవ్వని దేశాలు అభివృద్ధి చెందలేవని ఆయన అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిన్న నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనస్సు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా అని ఆయన కొనియాడారు దేశ సమగ్రత విషయంలో భారత్ ఎవరికీ తలవంచదని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ క్షేమం, భద్రత విషయంలో మనమంతా ఒక్కటేనని, కార్గిల్ యుద్ధం, పహల్గామ్ ఘటన జరిగినప్పుడు దేశ ప్రజానీకం




ఒక్క తాటిపై నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారతదేశం విశ్వగురువుగా అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి గట్టిగా బదులిచ్చామని ఆయన అన్నారు. ప్రధాని మోదీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించిందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకప్పుడు మనది పేద దేశం అనేవారని, 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 11 ఏళ్ల మోదీ పాలనలో 4వ స్థానానికి చేరుకుందని ఆయన అన్నారు. 2028 నాటికి 3వ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా మనదేశం నిలుస్తుందని, అదే క్రమంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు.

# జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారు అంబటి రాంబాబు

**అనేక ఖాళీలుంటే... పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు మాత్రమే పెట్టారన్న అంబటి**
**బయటి వ్యక్తులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపణ**
**చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను చూడలేదని వ్యాఖ్య**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం ముందు వైసీపీ నేతలు ధర్నాకు దిగారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఈసీకి వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ... చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను తన చరిత్రలో చూడలేదని అన్నారు. ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుని వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడాల్సి వస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఖాళీ స్థానాల్లో కాకుండా... కేవలం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మాత్రమే ఎన్నికలు పెట్టారని... ఈ స్థానాల్లో గెలిచి జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఓటరు స్లిప్పులను లాక్కొని, వాళ్ల మనుషులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని అంబటి విమర్శించారు. గతంలో నంద్యాలలో ఇలాగే చేసి గెలిచారని చెప్పారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో దొంగ ఓట్లు వేయించి గెలవాలని




చూస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రజాప్రతినిధులను కూడా ఇళ్ల నుంచి బయటకు రానివ్వడం లేదని మండిపడ్డారు. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. టీడీపీ, ఈసీ, పోలీసులు కలిసిపోతే చేసేదేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ దుర్మార్గాలను అర్థం చేసుకుని ప్రజలు సమాధానం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు.

# ప్రాణత్యాగం చేసినచోటే స్థూపాలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

తెనాలి : అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన వారి స్థూపాల వద్ద అమరుల సంస్మరణ సభ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. విద్యార్థులతో కలిసి అధికారులు, ప్రజా ప్రతినిధులు పురపాలక సంఘ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా రణరంగ చౌక్‌కు చేరుకున్నారు. ఎన్‌సిసి క్యాడెట్ల నుండి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ పిలుపు మేరకు 1942 ఆగస్టు 12న తెనాలిలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులైన మాజేటి సుబ్బారావు, సిరిగిరి



లింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయోగ రాఘవయ్య, జాస్తి అప్పయ్య అమరులయ్యారని చెప్పారు.

## వామనరావు దంపతుల హత్య కేసుస్పందించిన శ్రీధర్ బాబు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణ న్యాయవాదులైన గట్టు వామనరావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మంత్రి శ్రీధర్ బాబు స్వాగతించారు. 'ఈ కేసులో అసలు దోషులకు శిక్ష పడాలి. సీబీఐ విచారణలో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడాలి. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించుకోలేదు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది' అని మంత్రి వ్యాఖ్యానించారు.

## భారీ వర్షంమునిగిన వరంగల్ రైల్వే స్టేషన్



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణ భారీ వర్షాలతో వరంగల్ లో జనజీవనం స్తంభించింది. సోమవారం కురిసిన వర్షానికి నగర రైల్వేస్టేషన్ నీట మునిగింది. పట్టాలపై మొత్తం వరద నీరే ఉండడంతో రైల్వేస్టేషన్ షిప్పింగ్ హార్బర్ ను తలపించింది. ప్లాట్‌ఫామ్ అంత ఎత్తు వరకు వరద నీరు ఉండటంతో రైళ్ల రాకపోకలకు స్వల్పంగా అంతరాయం ఏర్పడింది. అటు నగర వ్యాప్తంగా చాలా ప్రాంతాలు వరద ముంపులో చిక్కుకున్నాయి. అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## కడప వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంజద్ భాషా ను పులివెందుల లో అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

ఎన్నికల కోడ్ అమలు లో ఉండగా అనుమతి లేకుండా పులివెందుల లో తిరుగుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు కు కారణమైన కేసులో అరెస్టు..

## గురుకులాల్లో వసతుల అంశంపై తెలంగాణ హైకోర్టులో విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

గురుకులాల్లో వసతులు సరిగా లేవని ఆహారం తింటున్న విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారంటూ పిల్ దాఖలు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం పెట్టడం లేదన్న లాయర్ డిసెంబర్ లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేదన్న న్యాయవాది కల్తీ ఆహారం నిరోధించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించట్లేదని వాదన ఈనెల 28న దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశం.

## ప్రజాస్వామ్యం గెలిచింది

### 30 ఏళ్ల తర్వాత ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు







ఏపీ పులివెందుల నివాస్ న్యూస్ ఆగస్టు 12

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది! 30 ఏళ్ల తరువాత ప్రజలంతా నిర్భయంగా బయటకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు. వైసిపి మూరత్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది! ప్రజాస్వామ్యం అంటేఎన్నికలు నిర్వహించడం.భయపెట్టి ఏకగ్రీవం చేసుకోవడం కాదు.

## తిరుమలకు 'ఫాస్ట్‌టాగ్' తప్పనిసరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

తిరుమల : శ్రీవారి దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు, అధిక రద్దీ నివారణ, పారదర్శక సేవలు అందించేందుకు తిరుమలకు వెళ్లే వాహనాలకు ఫాస్ట్‌టాగ్‌ను టిటిడి తప్పని సరి చేసింది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి రానుందని ఓ ప్రకటనలో పేర్కొంది. ఫాస్ట్‌టాగ్ లేని వాహనాలను తిరుమలకు అనుమతించేది లేదని వెల్లడించింది. ఫాస్ట్‌టాగ్ లేని వాహనదారుల సౌకర్యార్థం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఐసిఐసిఐ బ్యాంకు వారి సహకారంతో ఫాస్ట్ టాగ్ జారీ కేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొంది. యాత్రికులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## భారీగా గంజాయి దహనం



నివాస్ న్యూస్ ప్రతినిధి


గుంటూరు : జిల్లాలో కొన్ని నెలల కాలంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిందాల్ ప్లాంట్ సహకారంతో తగులబెట్టినట్టు గుంటూరు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. గుంటూరులోని పోలీసు కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈగల్ సెల్ ఎస్పి నగేష్ కుమార్ గంజాయి దహన ప్రక్రియను చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2016 నుండి 2024 సంవత్సరం వరకు 17 పోలీస్ స్టేషన్లలో నమోదైన 113 కేసుల్లో 1868 కేజీల గంజాయి (ఆకు), 2.233 లీటర్ల గంజాయి (ద్రవము), మరో 23 గ్రాముల ఎండిఎంఎ, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను నల్లపాడు పోలీస్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌లో దహనం చేశామన్నారు.

## పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పు కేవలం రూ.3,14,545 కోట్లు అని తేల్చేసిన లోక్‌సభ

**2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు కేవలం 3,50,520.39 కోట్లు మాత్రమే**
**బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పులపై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్నవి అసత్య ప్రచారాలని**
**లోక్‌సభలో తేల్చి చెప్పిన కేంద్ర ఆర్థికశాఖ**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

తెలంగాణ ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో రుణాల ద్వారా 3,14,545.68 కోట్లు.. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాల ద్వారా 18,057.16 కోట్లు.. స్వయం ప్రతిపత్తి సంస్థల నుంచి 13,194.39 కోట్ల రుణాలు తీసుకున్నట్టు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్ట్ సహా వేస్ అండ్ మీన్స్ కింద ఉన్న అప్పులు 999.62 కోట్లు, ప్రత్యేక సెక్యూరిటీల ద్వారా తీసుకున్న అప్పు 4723.16 కోట్లు 2014-15 నుండి 2017-18 వరకు తెలంగాణ అప్పులు ఆస్తులు ఒకే రకంగా ఉండగా, 2018-19 నుండి అప్పుల కంటే పెద్ద స్థాయిలో తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక 2018-19 నుండి 2023-24 వరకు ప్రతి ఆర్థిక సంవత్సరం అప్పుల కంటే రూ.50 వేల కోట్లు పైగా ప్రభుత్వ ఆస్తులు పెరిగాయని తెలిపిన ఆర్థిక శాఖ విభాగం 2023-24 ఆర్థిక సంవత్సరానికి



GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEPARTMENT OF EXPENDITURE
LOK SABHA
UNSTARRED QUESTION NO. 3679
TO BE ANSWERED ON MONDAY, 11th AUGUST, 2025
SRAVANA 20, 1947 (SAKA)

DEBT/BORROWINGS OF TELANGANA

3679. Shri Madhavaneni Raghunandan Rao

Will the Minister of Finance be pleased to state:

(a) the total amount of debt accumulated by the State Government of Telangana;
(b) the sources from which the State Government has borrowed this debt; and
(c) whether the Government provide a detailed breakdown of the State's Debt and assets for each Financial Year since 2014?

ANSWER

MINISTER OF STATE IN THE MINISTRY OF FINANCE
(SHRI PANKAJ CHAUDHARY)

(a) and (b) As per the information available in Annexure to Telangana State Budget for financial year (FY) 2025-26, total accumulated debt of the State Government of Telangana, along with the sources from which the debt has been borrowed, is enclosed at Annexure-I.

(c) As per the information available in Telangana State Budgets and State Finance Accounts published by the Comptroller and Auditor General of India (C&AG), year wise details of State's debts and assets for each financial year since FY 2014-15 to FY 2023-24 is enclosed at Annexure-II.

*****

Annexure-I referred to in the answer of part (a) to (b) of Lok Sabha Unstarred question no. 3679 for 11.08.2025

(Rs. in crore)

| Description of Loan | Total Public Debt as on 31.03.2024 |
|---|---|
| Open Market Loans | 3,14,545.68 |
| Loans from the Central Government | 18,057.16 |
| Loans from Autonomous Bodies | 13,194.39 |
| Outstanding Ways and Means Advances including Overdraft | 999.62 |
| Special Securities issued to NSSF of Central Government | 4,723.16 |
| Total Public Debt as on 31.03.2024 | 3,50,520.39 |

nexure-II referred to in the answer of part (c) of Lok Sabha Unstarred question 3679 for 11.08.2025

Year wise details of debts and assets from FY 2014-15 to FY 2023-24

(Rs. in crore)

| Financial Year | Debts | Assets |
|---|---|---|
| 2014-15 | 69,603.87 | 83,142.68 |
| 2015-16 | 91,999.28 | 1,02,936.54 |
| 2016-17 | 1,21,249.85 | 1,40,456.90 |
| 2017-18 | 1,42,932.16 | 1,71,423.67 |
| 2018-19 | 1,65,178.48 | 2,03,065.17 |
| 2019-20 | 1,94,957.74 | 2,39,706.05 |
| 2020-21 | 2,32,173.41 | 2,85,836.82 |
| 2021-22 | 2,77,489.15 | 3,31,377.83 |
| 2022-23 | 3,09,563.01 | 3,66,758.17 |
| 2023-24 | 3,50,520.39 | 4,15,099.69 |

తెలంగాణ అప్పులు 3,50,520.39 కోట్లు కాగా ప్రభు

## ముఖ్యమంత్రి రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం పోలవరం పనులు.

**500 మీటర్లు పూర్తైన గ్యాప్-2 డయాఫ్రం వాల్ నిర్మాణం.**
**మూడు ట్రెంచ్ కట్టర్లు, గ్రాబర్లతో పనులు.**
**2025 డిసెంబర్ కి పూర్తి చేసేలా జరుగుతొన్న పనులు.**

అమరావతి నివాస్ న్యూస్

ఆగస్టు 12 గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్-2 డయా ఫ్రంవాల్ ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500 మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్-2



డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయి.

## రానున్న మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 12

హైదరాబాద్‌తో పాటు భారీ వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రానున్న 72 గంటల్లో పలు జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేశారు. రానున్న పరిస్థితులను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే మూడు రోజులు కీలకంగా మారినందున అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలి. 24 గంటలు అందుబాటులో ఉండాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరకుండా, పశు సంపదకు నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలి. 24 గంటల్లో 2 సెం.మీ వర్షాన్ని తట్టుకునే విధంగా పట్టణాలు నిర్మితమై ఉన్నాయి. అలాంటిది క్లౌడ్ బరస్ట్ సమయాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అందరూ సన్నద్ధంగా ఉండాలి. గతంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడటంతో నష్టం జరిగింది. విపత్తు నివారణ నిధులను వినియోగించుకోవాలి. నిధులకు కొరత లేదు. గ్రేటర్ హైదరాబాద్, గ్రామీణ ప్రాంతాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్స్ ఏర్పాటు చేయాలి. సమాచారం ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలి. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు సివిల్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలి. పాఠశాలలు, కాలేజీలు నడపాలా, సెలవు ప్రకటించాలా అన్నది స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి. హైదరాబాద్, రంగారెడ్డి లాంటి ప్రాంతాల్లో ఐటీ సంస్థలు వర్క్ ఫ్రమ్ హోం నిర్వహించుకునేలా ఆయా సంస్థలతో ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గారు సమన్వయం చేయాలి. వీలైనంత వరకు ప్రజలను రోడ్లపైకి రాకుండా అప్రమత్తం చేయాలి. హైడ్రా తరపున ఎఫ్ఎం రేడియోల ద్వారా, టీవీల ద్వారా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ప్రజలను ఆందోళనకు గురిచేసే సమాచారం ఇచ్చే సంస్థలకు వెనువెంటనే వాస్తవాలను వెల్లడించాలి. నగరంలో శిథిలావస్థలో ఉన్న భవనాలున్నాయి. జోనల్ కమిషనర్లను అప్రమత్తమై అలాంటి చోట ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు సంభవించినప్పుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి. ఎన్.డి.ఆర్.ఎఫ్



సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. హైడ్రా 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో 2 వేల మందికి శిక్షణ ఇచ్చాం. సహాయక చర్యల కోసం ఎక్కడ అవసరమైతే వారిని అక్కడికి తరలించాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలి. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్స్, అవసరమైతే జనరేటర్స్‌ను సమకూర్చాలి. విద్యుత్‌కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా, అలాగే పట్టణాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర సమయాల్లో అవసరమైన మెడిసిన్స్, సౌకర్యాలను అన్నింటినీ సిద్ధం చేసుకోవాలి. ఏ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందో ఆ ప్రాంతాల్లో సమన్వయం కోసం కలెక్టర్లు అదనంగా అధికారులను నియమించుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో మూసీ పరివాహక ప్రాంతంతో పాటు ప్రమాద స్థాయికి నీరు చేరుకునే ప్రాంతాలకు ప్రజలను వెళ్లనీయకుండా పోలీసులు నియంత్రించాలి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లోపై నీటి పారుదల శాఖ అధికారులు పూర్తి అవగాహనతో ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు నీటి విడుదలపై పూర్తి సమాచారం ఇవ్వాలి. చెరువులు, కుంటలు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మా శాఖకు సంబంధం లేదని ఏ విభాగం చెప్పడానికి వీలులేదు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు ప్రత్యేకంగా ఒక గ్రూప్ ను క్రియేట్ చేసుకుని సమన్వయం చేసుకోవాలి. అవసరమైతే కొందరు సీనియర్ ఆఫీసర్లను డిప్యూట్ చేసుకోవాలి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తుమ్మల నాగేశ్వర రావు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ జితేందర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి కలెక్టర్లు పాల్గొన్నారు.